batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

29 అక్టోబర్ 2026
గురువారం

తాజా వార్తల సద్దిమూట

## బియ్యం ధరల నియంత్రణకు సహకరించాలి

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
అనవసర అపోహలు, వదంతులను వ్యాప్తి చేయవద్దు
రైస్ మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో






## ఫోర్జరీ బాగోతాలు

# బట్టబయలయ్యేనా ?

కోట్ల రూపాయల భూముల దందాలో హస్తం ఎవరిది ?
అధికారుల సంతకాలు ఫోర్జరీ సూత్రదారులు ఎవరు ?
నాలా కన్వర్షన్ అంతా డూబ్లికేటేనా?

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఎకరం 3 గుంటల భూమి ఆక్రమ మార్పిడి వ్యవహారంలో తేనే తుట్టే కదులుతుంది. ఈ విషయంలో ఇప్పటికే పోలీసులు పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని ప్రధాన సూత్రదారుల్లో ఒకరిని అదుపులోకి తీసుకున్న విషయం విధితమే. కేవలం ఒకరిద్దరితో ఈ వ్యవహారం జరుగదని అందున కోట్ల రూపాయల విలువ చేసే భూమికోసం పత్రాలను, ఫ్యామిలీ సర్టిఫికెట్, నాలా కన్వర్షన్ లాంటి వ్యవహరుల జరుగడం వెనుక పెద్ద తలకాయల హస్తం ఉందని చర్చ జరుగుతుంది.ముఖ్యంగా మీ సేవా కేంద్రంగా తయారయ్యైనా నకిలీ సర్టిఫికెట్లకు తోడు అధికారుల సంతకాలను ఫోర్జరీ చేశారంటే దీని వెనుక పెద్ద ముఠా హస్తం ఉందనే వాదనలు లేకపోలేదు.

– నిజామాబాద్, బతుకమ్మ

2లో



2లో

## ఎల్‌నినోపై అఖిలపక్ష భేటీ..
## ఢిల్లీకి వెళ్లేందుకు భట్టి ప్రతిపాదన

- ఎల్‌నినో, కరువు ముప్పుపై సచివాలయంలో అఖిలపక్ష సమావేశం
- కేంద్ర సాయం కోసం అఖిలపక్ష నేతలతో ఢిల్లీకి వెళ్దామన్న భట్టి
- తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- రైతులకు పరిహారం, నదీ జలాల వినియోగంపై ప్రతిపక్షాల డిమాండ్లు

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన

## రైల్వే డీఆర్ఎం



2లో

నిజామాబాద్ రైల్వేస్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ తనిఖీ చేశారు. బుధవారం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆదునీకరణ పనులను పరిశీలించారు.రైల్వే ప్లాట్‌ఫారమ్‌ల అభివృద్ధి, రైళ్ల సదుపాయాలు, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించిన ఇతర రైల్వే సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి

జాటోతు హుస్సేన్ నాయక్

2లో



# ఫోర్జరీ బాగోతాలు బట్టబయలయ్యేనా?

అధికార పార్టీకి చెందిన కీలక నేత ఒకరు ఈ తతంగంలో భాగస్వాములని చర్చ మొదలైంది. అధికార పార్టీ నేతను చూసుకునే ఏకంగా డెత్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నంబర్ మీద ఫ్యామిలీ సర్టిఫికెట్ తయారు చేసి వారసులు, యజమానులు ఉండగానే భూమిని ఇతరులపైకి మార్పిడి చేయడం అంత సులువు కాదనే వాదనలున్నాయి. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వ్యవహారంపై అధికార పార్టీ నేత ఒత్తిడి కారణంగానే పోలీసులు విచారణను ఆలస్యం చేశారనే విమర్శలున్నాయి. 20 రోజుల క్రితం తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా విచారణ ఆలస్యంగా జరుగడానికి బడా నేత కారణమని వాదనలున్నాయి. తన మనుషుల ద్వారా లిటిగేషన్ భూములు, వివాదాస్పద భూములు, పది శాతం భూముల మార్పిడిలో ఆ నేతకు ఘన చరిత్ర ఉందని టాక్. గతంలోనూ నిజామాబాద్ రూరల్ మండలంలోనూ కోట్ల విలువైన భూమిని మార్పిడిలో ఆయన హస్తం ఉందని అంతా కోడై కూసింది. కోర్టు ఉత్తర్వులు లేకున్నా కోట్ల విలువైన భూమి పై కబంధహస్తాల్లో ఉంచారని అందరికీ తెలిసిన విషయం. అధికార పార్టీ నేత కావడం, పెద్దల దగ్గరగా ఉండడంతో ఆ కోట్ల విలువైన భూమి ప్రభుత్వానిది అయినప్పటికీ దానిని ప్రధాన లీడర్లు పట్టించుకోలేదనే ఆరోపణలున్నాయి. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇటీవల జరిగిన విచారణ కంటే ముందే సంబంధిత టీం 1వ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన డబుల్ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ప్రమేయం ఉందనే ఆరోపణలున్నాయి. ఆ కేసులో కొందరు విదేశాలకు వెళ్లాల్సిన వారిని కూడా ఇరికించారని వాదనలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో 11 మంది మీద కేసులు నమోదైన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉపశమనం పొందారు. ఆనాడే స్వచ్ఛంద సంస్థకు గిఫ్ట్ డీడ్ అయిన స్థలాన్ని డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి ఉంటే కోట్ల రూపాయల భూమి చేతులు మారేది కాదని వాదనలున్నాయి. కేవలం అధికార పార్టీ నాయకుల అండతోనే జరుగుతున్న అక్రమ భూముల మార్పిడి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# బియ్యం ధరల నియంత్రణకు సహకరించాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బియ్యం ధరలను నియంత్రణలో ఉంచేందుకు రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బియ్యం నిల్వలు, సరఫరా, విక్రయాల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించి బియ్యం ధరలను పెంచేందుకు ప్రయత్నించినా, అక్రమ నిల్వలకు పాల్పడినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల అతిక్రమణకు పాల్పడే ట్రేడర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రైస్ మిల్లర్లు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛ విపణిలో బియ్యం ధరలు, వాటి క్రయ విక్రయాలు, సన్న బియ్యం సేకరణ స్టాక్ వివరాలు తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు నిత్యావసరమైన బియ్యం సరసమైన ధరలకు అందుబా టులో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మార్కెట్‌లో బియ్యం లభ్యత, ధరల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ బియ్యం క్రయ విక్రయాలలో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ కొరత ఉన్నట్లు చూపించడం, ఉద్దేశపూర్వకంగా సరఫరాను తగ్గించడం, ధరలను కృత్రిమంగా పెంచేందుకు ప్రయత్నించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా తమ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాలని, నిల్వలు, కొనుగోళ్లు, విక్రయాల విషయంలో నిబంధనలు తుచ తప్పక పాటించాలని సూచించారు. బియ్యం ధరలు, నిల్వలు, సరఫరాకు సంబంధించి ప్రజల్లో అనవసర ఆందోళన కలిగించే రీతిలో అపోహలు, వదంతులను వ్యాప్తి చేయవద్దని కలెక్టర్ కోరారు. వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోకుండా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడటంతో పాటు మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించేందుకు వ్యాపారులు సహకరించాలని అన్నారు. జిల్లాలో బియ్యం ధరలు, నిల్వలు, సరఫరా పరిస్థితులను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అనవసర అపోహలకు గురై అవసరానికి మించి బియ్యం నిల్వలను కొనుగోలు చేయవద్దని కలెక్టర్ హితవు పలికారు. బియ్యం ధరల స్థిరత్వానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజల అవసరాలకు సరిపడా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి

### జాటోతు హుస్సేన్ నాయక్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) అంకిత భావంతో కృషి చేస్తోందని కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు కూడా నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ కమిషన్ ద్వారా చర్యలు చేపట్టవచ్చనే దాని గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి (ఐడీఓసీ) చేరుకుని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం, హౌసింగ్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, రహదారులు భవనాలు, అటవీ, రెవెన్యూ, విద్య, వ్యవసాయం, మున్సిపల్ పరిపాలన, ఎక్సైజ్, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై గిరిజనులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజనులకు జాప్యానికి తావు లేకుండా పక్కా ఇళ్లను కేటాయించాలని విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. గిరిజన మారుమూల గ్రామాల్లో,తండాల్లో ఎక్కడైనా రక్షిత మంచి నీటి వసతి లేకపోతే, జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు పంపాలని, కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. రోడ్లు, విద్యా,వైద్యం తదితర సేవల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా తండాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులను సంప్రదించాలని, ప్రజావాణి వంటి ఫిర్యాదుల పరిష్కార వేదికలకు ముందుగా తమ సమస్యలను తెలియజేయాలని?పరిష్కారం లభించని పక్షంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని హుస్సేన్ నాయక్ గిరిజన సంఘాల ప్రతినిధులకు సూచించారు. కమిషన్‌కు సంబంధించిన ఎన్‌సీఎస్‌టీ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ ఉచితంగా, వేగవంతమైన విధానంలో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ చాలామందికి ఈ విషయం తెలియదని పేర్కొంటూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కల్యాణ్ రెడ్డి, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తాండలను సందర్శించిన జాటోత్ హుస్సెన్

నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, సిరికొండ మండలంలోని సర్పంచ్ తండా, గడ్డమీది తండా, కొండాపూర్, గోప్యాతండాను,నవీపేట మండలంలోని మాన్ సింగ్ తండాలను సందర్శించారు. పై ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఇంకనూ అందుబాటులోకి రావాల్సి ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.

# ఎల్‌నినోపై అఖిలపక్ష భేటీ.. ఢిల్లీకి వెళ్లేందుకు భట్టి ప్రతిపాదన

వెబ్ డెస్క్ , బతుకమ్మ: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థి తుల వల్ల తలెత్తే కరువు ముప్పును ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు ప్రణా ళికలపై దృష్టి సారించింది. ఈ అంశంపై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాల యంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మంత్రులు, ఉన్నతాధి కారులు ఈ సమావేశానికి హాజరై కరువు నివారణ చర్యలపై తమ సూచనలు అందించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ఇప్పటికే కేంద్ర ప్రభు త్వానికి నివే దిక సమర్పించామని భట్టి విక్రమార్క తెలి పారు. రాష్ట్రా నికి రావాల్సిన సహాయాన్ని సాధించేందుకు అవసరమైతే అఖిలపక్ష నేతలతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తామని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా, విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పశువులకు నీరు, మేత అందించడంతోపాటు రిజర్వాయ ర్లలోని నీటి నిల్వలకు అనుగుణంగా జల నిర్వహణ చేపడతామని పేర్కొన్నారు.

# పాలన చేతకాక కేంద్రంపై నిందలు వేయడం చాతగాని తనం..!

### బీజేపీ కానిస్టెన్సీ ఇంచార్జ్ డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి

వేల్పూర్, బతుకమ్మ :భాధల్లో రాష్ట్ర ప్రజలను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు ఇవ్వం, కరెంట్ ఇవ్వమని చేతులెత్తేసి, కేంద్రం సహకరించడం లేదని కేంద్రం పై నిందలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ పార్టీ బాల్కొండ కానిస్టెన్సీ ఇంచార్జ్ డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మోతే గంగపుత్ర సంఘం భవనంలో బుధవారం బీజేపీ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉండగా, ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని చెబుతూ కాంగ్రెస్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పించుకునే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలోని స్థానిక సమస్యలు సాగునీరు, తాగునీరు, కరెంటు సమస్యలతో పాటు ప్రజలకు ఎటువంటి కొరత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు కాంగ్రెస్ ఎంపీలు, బీజేపీ ఎంపీలు కలిసి కేంద్ర ప్రభుత్వానికి వివరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సహకరించలేదని తప్పుడు ప్రచారం చేయవద్దని, కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని స్పష్టం చేశారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. బాల్కొండ నియోజకవర్గంలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా కానూరు మహేష్ గను నియమిస్తూ ఆయన నియమాక పత్రాన్ని అందజేశారు. అనంతరం పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ ఖండ్వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నరన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, మోతే సర్పంచ్ డొల్ల రమేష్ రెడ్డి, నాయకులు జనరల్ సెక్రెటరీ భాను, ఉపాధ్యక్షులు జల ప్రవీణ్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్, కిషన్ మోర్చా నాయకులు పెద్దన్న, తీగల మోహన్,బద్దం రాజారెడ్డి, మొండి రవి, రమేష్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే డీఆర్ఎం

ప్రజల అవసరాలు, ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకుని, రైల్వే మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు అందించే సౌకర్యాలను మెరుగుపరచ డానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను అధికారులు డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు గోండాల సురేష్ బాబు డీఆర్ఎంను మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని సర్కిల్ కార్యాలయాలను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తనిఖీ చేశారు. బుధవారం ఉదయం సర్కిల్ నంబర్ 1, సర్కిల్ నంబర్ 2లోని హమాల్ వాడి, శివాజినగర్ లోని జోన్ కార్యాలయాలను మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో మున్సిపల్ కార్మికుల హాజరు రిజిస్ట్రార్ ను పరిశీలించారు పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు.కార్మికుల హాజరును పరిశీలించి, విధులు సక్రమంగా నిర్వహించాలని జోన్ ఇంచార్జిలకు సూచించారు. సమయానికి హాజరు కానీ వారిని గుర్తించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.



## కల్లు, గుట్కా విక్రయాలను నిషేధించాలి...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం రాయికూర్ గ్రామంలో కల్లు దుకాణాలు, గుట్కా విక్రయాలను నిషేధించాలని గ్రామ వీడిసి సభ్యులు, గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని కిరాణ షాపులకు తిరుగుతూ గుట్కా విక్రయాలను నిషేధించాలని అవగాహన కల్పించారు. అనంతరం గుట్కా ప్యాకెట్లను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగారాం, వార్డు మెంబర్ శ్యామ్, వినీత్ పటేల్, సాయి కిరణ్, వీడీసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి..

-మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ పిలుపు



ఇందల్వాయి,బతుకమ్మఇందల్వాయి మండలంలోని రంజిత్ నాయక్ తండా, త్రియంబక్‌పేట్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మారుతి, రైతులు పాల్గొన్నారు.

## ఉప్లూర్‌లో రోడ్డు ప్రమాదం.. వృద్ధుడు మృతి..



కమ్మర్‌పల్లి, బతుకమ్మ : మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తూర్పాటి రాజన్న (75) అక్కడికక్కడే మృతి చెందారు. ఉపాధి హామీ పనులు ముగించుకొని టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై ఇంటికి తిరిగి వెళ్తుండగా, యాదవ సంఘం సమీపంలో ఉప్లూర్ నుంచి ఏర్గట్ల వైపు వెళ్తున్న టాటా ఇంట్రా వాహనం ఢీకొట్టింది.బీంగల్ గ్రామానికి చెందిన టాటా ఇంట్రా డ్రైవర్ షేక్ ఆవేష్ (25) అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు రాజన్న భార్య తూర్పాటి భగీర్థ ఫిర్యాదులో పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో రాజన్న అక్కడికక్కడే మృతి చెందగా, పోస్టుమార్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కమ్మర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నిజామాబాద్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీ

### విద్యార్థులతో గవర్నర్ వర్చువల్ సమావేశం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం నిజామాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు కొనసాగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ రాజా గౌడ్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో విద్యార్థుల భాగస్వామ్యంతో గవర్నర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,




వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సందేశాన్ని అందించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై??సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ,విద్యపై దృష్టి సారించి,ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ),జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) సాయ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సౌందర్య, మండల విద్యాశాఖాధికారి సాయ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు డా. విశాల్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ,?వైస్ చైర్మన్ డా.శ్రీను నాయక్, కోశాధికారి కెంపుల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెస్సు అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు డీకొండ యాదగిరి,?మల్లెపుల జగన్మోహన్ గౌడ్,జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ చౌహాన్ బాలాజీ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు బుస్సా అంజనేయులు, కరీపె రవీందర్, కొండ సత్య ప్రసాద్, యెండల సుధాకర్, పద్మ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రోక్‌లో ఆలస్యం చేస్తే శాశ్వత వైకల్యం

### మెడికవర్ హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ డా.మోసిన్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మెదడుకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడినా,మెదడులో రక్తస్రావం జరిగినా ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం అత్యంత కీలకమని, చికిత్సలో ఆలస్యం మెదడుకు తీవ్రమైన నష్టం కలిగించి శాశ్వత పక్షవాతానికి దారితీయ వచ్చని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు న్యూరో ఫిజిషియన్ డా.మోసిన్ సూచించారు. భారత్‌లో ప్రతి సంవత్సరం లక్షలాది మంది స్ట్రోక్ బారిన పడుతున్నారు. ముఖం ఒకవైపు వాలిపోవడం,చేయి లేదా కాలు అకస్మాత్తుగా బలహీనపడటం, మాట తడబడటం, చూపులో మార్పులు రావడం వంటి లక్షణాలను సాధారణ నీరసంగా భావించి నిర్లక్ష్యం చేయకూడద న్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో లక్షణాలు కనిపించినా ఉదయం వరకు వేచి చూడకుండా తక్షణమే వైద్య సహాయం పొందాలన్నారు. గోల్డెన్ అవర్ ను కోల్పోవద్దని, రక్తనాళంలో రక్తం గడకట్టడం వల్ల వచ్చే ఇస్కీమిక్ స్ట్రోక్‌లో, అర్హులైన రోగులకు నిర్ణీత సమయంలో థ్రాంబోలైటిక్ చికిత్స అందించడం ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించే అవకాశం ఉంటుం దన్నారు. కొందరికి రక్తనాళంలో గడ్డను తొలగించే ప్రత్యేక చికిత్స కూడా అవసరమవుతుందని, అయితే ఏ చికిత్స అందించాలనేది బ్రెయిన్ స్కాన్, లక్షణాలు ప్రారంభమైన సమయం,?రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు నిర్ణయిస్తారన్నారు.బీపీ, షుగర్ ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం,అధిక మద్యపానం,కొన్ని గుండె సంబంధిత సమస్యలు స్ట్రోక్ ముప్పును పెంచుతాయన్నారు. వీటిని నియంత్రించడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం,వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. చికిత్సతో పాటు పునరావాసం కూడా ముఖ్యమని స్ట్రోక్ వచ్చిన తర్వాత ప్రాణాలను కాపాడటంతో పాటు రోగి తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేయడం కూడా ముఖ్యమేనన్నారు. ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, అవసరమైన స్పీచ్ థెరపీతో రోగి కదలికలు, మాట, రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం మెరుగుపడే అవకాశం




ఉంటుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో స్ట్రోక్ రోగులకు వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య చికిత్స, తదుపరి సంరక్షణ, పునరావాస సేవలు అందిస్తున్నారు. స్ట్రోక్ విషయంలో ప్రతి నిమిషం విలువైనదని,లక్షణాలను గుర్తించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడమే వైకల్య తీవ్రతను తగ్గించడంలో కీలకమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

### భిక్కనూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన

# రాష్ట్ర పర్యవేక్షణ ఆఫీసర్ డాక్టర్ సుష్మ..

భిక్కనూరుద,బతుకమ్మ : భిక్కనూరు మండల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర పర్యవేక్షణ ఆఫీసర్ డాక్టర్ సుష్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా భిక్కనూరు మండలంలో జరుగుతున్న ఇంటి సర్వే కార్యక్రమ రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది ఆశలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణ నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆశాలు పకడ్బందీగా చేపట్టాలని అనుమానితులను వెంటనే ఆసుపత్రికి తరలించే చికిత్స అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాస్ రెడ్డి




జీవన్ మండల వైద్యాధికారిణి డాక్టర్ హెమీమా



సిబ్బంది పాల్గొన్నారు

# ఏర్గట్ల విద్యార్థికి జాతీయస్థాయి కథల పోటీలలో బహుమతి

ఏర్గట్ల,బతుకమ్మ;నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా బాల చెలిమి మాస పత్రిక వారు నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలలో ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కె,వర్షిణికి బహుమతి లభించింది. బాలచెలిమి పత్రిక వారు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడానికి రెండు రాష్ట్రాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించగా కె,వర్షిణి రాసిన కథ "కష్టేఫలి " అనే కథకు బహుమతి లభించిందని తెలుగు ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ తెలియజేశారు.బహుమతి పొందిన ఈ కథకు సంవత్సరం పాటు బాల చెలిమి పత్రికను ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా,ప్రశంసా పత్రము మరియు మెమెంటో కూడా అందజేస్తారని తెలిపారు. జాతీయస్థాయిలో బహుమతి పొందిన విద్యార్థిని వర్షిణి కి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి అభినందించారు.మరో తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినికి ప్రశంసా పూర్వకంగా



## సీఎం, రూరల్ ఎమ్మెల్యేల చేతగాని తనం వల్లే

# ఆర్వోబి పనులు ఆలస్యం

### బహిరంగ చర్చకు సిద్ధమా?

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ముఖ్యమంత్రి , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతగానితనం వల్లనే నిజామాబాద్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి విమర్శించారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తమ ఎంపీ ధర్మపురి అర్వింద్ గురించి నోటికొచ్చినట్లు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఖబర్దార్ అని అన్నారు.?ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి, పెండింగ్ నిధులు విడుదల




చేయాలని ఎంపీ అర్వింద్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన తర్వాత రూ. 9 కోట్లు రిలీజ్ చేయాలని ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపిస్తే ఫైల్ ఇంకా పెండింగ్ లో ఉంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతోనే అర్వింద్ భిక్షాటన చేశారని ఆ భిక్షాటన చేసింది కూడా మీ చేతగాని ముఖ్యమంత్రికే ఇవ్వడానికేనని అన్నారు. నీలాగా ఇటుక బట్టీలు, మొరం క్వారీలు, ఇసుక క్వారీల వద్ద వసూళ్లు చేయడానికి అడుక్కుంటలేడని భూపతిరెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. నువ్వు చేసిన నిరాధార ఆరోపణలపై నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా. బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పు ప్రెస్ క్లబ్‌కు వస్తావా లేక రైల్వే బ్రిడ్జి వద్దకే వస్తావా లేదా కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను ఆపిందని రుజువు చేసే డాక్యుమెంట్లు తీసుకొనిరా అని సవాల్ విసిరారు. నీ అవినీతి చరిత్ర మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షులను అడిగితే పూసగుచ్చినట్లు చెబుతారన్నారు. సొసైటీ చైర్మన్ పదవులను రూ. 15 లక్షలకు అమ్ముకున్నావని, డబ్బులిచ్చిన వారికే పార్టీ పదవులు కట్టబెడుతున్నావని మీ సొంత పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారన్నారు. నీ పేరు చెప్పుకుని మీ కార్యకర్తలు ఇటుక బట్టీల దగ్గర ఒక్కో ఇటుకకు రెండు రూపాయలు, ఒక్కో మొరం లారీకి వెయ్యి రూపాయలు, ఇసుక లారీకి ఐదు వేల రూపాయలు లెక్కన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలలో అత్యంత చెత్త, అవినీతిమయ, వరస్ట్ శాసనసభ్యుడివి నువ్వే భూపతిరెడ్డి అని అన్నారు. ఈ విలేకరుల సమావేశలో దంపల్లి జ్యోతి, ఎర్రం సుదీర్, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు, అమంద్ విజయ్ కృష్ణ, ఇప్పాకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బద్దం కిషన్, మల్లేష్ యాదవ్, పురుషోత్తం, జగదీష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జండర్లు సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి

### ట్రాన్స్ జెండర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :ట్రాన్స్ జెండర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా , సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జీవించేందుకు కృషి చేయాలని సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం సూచించారు. బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో నిజామాబాద్ జిల్లా ట్రాన్స్ జెండర్లకు సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీశైలం మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని , న్యూసెన్స్ కు పాల్పడకుండా శాంతియుతంగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొంటున్న వ్యక్తిగత , సామాజిక సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత మార్గాల్లో సహాయం పొందాలని సూచించారు. ఎలాంటి సమస్యలు




ఎదురైనా చట్టాన్ని ఆశ్రయించాలని , ఎవరూ నిరుత్సాహానికి గురికాకుండా గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ఏవైనా సమస్యలు , ఇబ్బందులు ఎదురైతే సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 14427ను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు , ట్రాన్స్ జెండర్ల సమస్యలను తెలుసుకొని వారికి



తగిన మార్గదర్శకత్వం అందించడమే ఈ కౌన్సెలింగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ సీఐ సురేష్ , అజయ్ , సాయినాథ్ , ఎస్సైలు మహేష్ , భీమ్రావు , మహిళ ఆర్ఎస్ఐ స్రవంతి , సఖీ సెంటర్ ఇంచార్జి భానుప్రియ జిల్లాలోని ట్రాన్సజెండర్లు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఎస్సై

### లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

వెబ్ డెస్క్, బతుకమ్మ :2024లో నమోదైన కేసులో అరెస్టు చేయకుండా ఉండాలంటే రూ.10 లక్షల లంచాన్ని డిమాండ్ చేసిన ఎస్సై లక్ష రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కాడు. బుధవారం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పై హైదరాబాద్ సిటీ రేంజ్ -1 అధికారులు దాడులు నిర్వహించారు. బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొట్టూర్ విజయ్ లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించనట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



### లంచం తీసుకుంటూ దొరికిన

### తూనికల కొలతల అధికారి

పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్న నిర్వాహకుల నుంచి లంచం తీసుకుంటూ తూనికల కొలతల శాఖ ఇన్స్ పెక్టర్ ఏసీబీకి చిక్కారు. నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల శాఖలో వెంకటేశ్వర్లు ఇన్స్ పెక్టర్ గా పని చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ లో వెరిఫికేషన్ సర్టిఫికెట్ రోజువారి ఇంధనం అమ్మకాల రిజిష్టర్ ఇవ్వాలంటే రూ.20 వేల లంచాన్ని డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ప్రైవేట్ పెట్రోల్ బంక్ టెక్నిషియన్ రవీంధర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.



## దోశీచంద గ్రామంలో

## “కేత్ బచావో అభియాన్”కార్యక్రమం

### ఏర్గట్ల వ్యవసాయ అధికారి వైష్ణవ్

ఏర్గట్ల,బతుకమ్మ:దోంచంద గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “ఖేత్ బచావో అభియాన్” కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకి వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో రైతులు ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా యాసంగిలో వరి కాకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలి అని సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దోంచంద గ్రామా సర్పంచ్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి,మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఉద్యాన అధికారి రుద్ర వినాయక్,వ్యవసాయ విస్తరణ అధికారిని సవిత, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలాల అధికారులు మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం వలన నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం తదితర అంశాల పై వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సురేందర్ నాయక్, ఎంపివో అరవింద్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## హెపటైటిస్ బి వ్యాధిగ్రస్తులకు కొత్త ఔషధం..

### ఆమోదం తెలిపిన అమెరికా ఎఫ్‌డీఏ..

దీర్ఘకాలిక హెపటైటిస్ బి వ్యాధితో బాధపడుతున్న కొందరు రోగులు యాంటీవైరల్ మందులను నిలిపివేసిన తర్వాత కూడా వైరస్‌ను నియంత్రణలో ఉంచుకునే అవకాశం కల్పించే కొత్త చికిత్సకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. జీఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన హిబ్‌సాగో (బెపిరోవిర్సెన్) అనే ఇంజెక్షన్ మందును ఈ వ్యాధితో బాధపడుతున్న నిర్దిష్ట వయోజనులకు వినియోగించేందుకు అనుమతించింది. హెపటైటిస్ బీ చికిత్సలో ఈ తరహా జన్యు సమాచారాన్ని లక్ష్యంగా చేసుకునే విధానానికి ఎఫ్‌డీఏ నుంచి ఆమోదం లభించడం ఇదే తొలిసారి. వైరస్ వృద్ధి చెందడానికి, వైరల్ ప్రోటీన్లు ఉత్పత్తి కావడానికి అవసరమైన జన్యు సూచనలకు అంతరాయం కలిగించడం ద్వారా ఈ మందు పనిచేస్తుంది.